

# The Concept of Jihad in Islam
(Telugu)

# ఇస్లాంలో జిహాద్ భావన

## దైవ మార్గంలో శాంతియుత సైద్ధాంతిక పోరాటం


మూలం:
మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:
ఎం.డి. ఆఖిల్ అలి

# విషయ సూచిక

01. ముందు మాట ..........................................................................................................01

02. నిజమైన జిహాద్ ......................................................................................................03

03. నిఘంటువు ప్రకారం జిహాద్ ....................................................................................04

04. ఖురాన్లో జిహాద్ .......................................................................................................05

05. జిహాద్ అంటే ఏమిటి ...............................................................................................07

06. ఇస్లాంలో జిహాద్ ధృక్పథం ......................................................................................09

07. సమకాలీన జిహాది ఉద్యమాలు .................................................................................15

08. జిహాద్ మూడు రకాలు ..............................................................................................17

09. జ్ఞానపరమైన జిహాద్ ................................................................................................18

10. శాంతికి గల ప్రాముఖ్యత ............................................................................................19

11. హింస అలంకరణ .....................................................................................................21

12. ప్రతిచర్య అనేది ఇస్లాంలో లేనేలేదు .............................................................................22

13. చిన్న జిహాద్ – పెద్ద జిహాద్ ......................................................................................23

14. ముగింపు ..................................................................................................................26

# ముందు మాట

జిహాద్ అనే అరబీ పదాన్ని తెలుగులు "శాంతియుత పరిశ్రమ" అని అంటారు. ఖురాన్లో చెప్పబడినట్లు ఈ శాంతియుత పరిశ్రమ యొక్క ప్రాథమికార్థం ఏమిటంటే: "సత్యతిరస్కారులను ఏమాత్రం పట్టించుకోకు. ఈ ఖురాను ద్వారా వారితో మహత్తరమైన పోరాటం (జిహాద్) జరుపు" (అంటే, ఈ ఖురాన్ సందేశాన్ని వారికి అందజేయ్యి)" (25:52)

ఈ వాక్యం ద్వారా మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఈ ఖురాన్ సందేశాన్ని ప్రజలకు శాంతియుత పద్దతుల్లో అందించాలనేది. సందేశం అనేదే ఒక సైద్ధాంతిక పోరాటం. వివిధ అవసరాలను బట్టి ఇది ఎంతో విస్తృతమైనది మరియు ఎంతో కీలకమైనది కూడా. అందుకే ఈ సందేశ కార్యాన్ని "జిహాద్" అని పిలవటం జరుగుతుంది.

అయినప్పటికీ, కొన్ని సందర్భాలలో జిహాద్ అనే ఈ పదం, విస్తృతార్థంలో యుద్ధాన్ని కూడా సూచిస్తుంది. కాని, జిహాద్కు మరియు యుద్ధానికి సంబంధించిన ఆజ్ఞలు మరియు సందర్భాలు ఎంతో భిన్నమైనవి. సందేశం అనే జిహాద్ యొక్క వాస్తవ లక్ష్యం, తమ ఆలోచనను అవతలి వర్గానికి బదిలీ చేయటమైతే, దీనికి విరుద్ధంగా యుద్ధం అనేది అవతలి వర్గాన్ని బలి చేయటం (అంతమొందించటం) అవుతుంది.

జిహాద్కు మరియు యుద్ధానికి మధ్యనగల ప్రాథమిక వ్యత్యాసం ఏమిటంటే, జిహాద్ అనేది సందేశం అనే అర్థంతో కూడిన సార్వత్రిక ఆజ్ఞ. ఈ సందేశ జిహాద్ను అన్ని సందర్భాలలో కూడా నిర్వర్తించవచ్చు. ఈ సందేశ జిహాద్ యొక్క లక్ష్యం ఏమిటంటే, దైవ సందేశాన్ని ప్రజలకు అందచేయటం మాత్రమే. సందేశ కార్యం అనేది ఇతరుల శ్రేయాన్ని కోరుకునే మరియు అన్నికాలాల్లో, అన్నితరాల్లో నిర్వర్తించే ఒక నిర్మాణాత్మక కార్యం. దీనికి భిన్నంగా యుద్ధం అనే జిహాద్ కేవలం ఒక తాత్కాలికమైన చర్య. అదికూడా కేవలం ఒక ముస్లిం దేశంపై సైనిక దాడి జరిగినప్పుడు దానికి ప్రతిగా ఆత్మ రక్షణార్థం చేసే యుద్ధపు చర్య మాత్రమే. ఇటువంటి సైనిక దాడులకు స్పందించవలసిన బాధ్యత వ్యక్తిగతంగా ఏ ఒక్కరికి కూడా లేదు. ఇది పూర్తిగా అక్కడున్న ఆనాటి ప్రభుత్వానికి సంబంధించిన విషయం మాత్రమే.

ఇస్లాంలో అనేక ఆజ్ఞలు షరతులతో కూడుకొని ఉంటాయి. ఈ సందర్భంగా యుద్ధం అనే జిహాద్ కూడా కొన్ని షరతులకు లోబడే ఉంటుంది. జిహాద్ అనే పేరుతో ఏ ముస్లిం ఉద్యమాలైతే ఈనాడు పోరాటాలు చేస్తున్నాయో, అవి ఈ షరతులను ఏమాత్రం కూడా పాటించటం లేదు. వారు, తాము చేస్తున్నది జిహాద్ అని ప్రకటించుకున్నంత మాత్రాన అది జిహాద్ అవ్వదు. ఈ సందర్భంగా, కొంతమంది ముస్లిమల ప్రవర్తనను చూసి, ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకోవటానికి బదులు, అసలు జిహాద్కు సంబంధించిన ఇస్లామీయ ప్రబోధనలు ఏమిటో పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇస్లాం ప్రబోధనలను బట్టి మాత్రమే ముస్లింలను చూడాలి (తీర్పునివ్వాలి) తప్ప, దానికి భిన్నంగా మాత్రం కాదు.

అసలైన నిరంతర జిహాద్ అనేది కేవలం సందేశ జిహాద్ మాత్రమే. దైవ సందేశాన్ని ప్రజలకు అన్ని వేళల, అన్ని తరాలలో కూడా అందించటమే నిజమైన నిరంతర జిహాద్ అవుతుంది. అందుకే దీనిని "జిహాద్ ఏ అక్బర్" "మహోన్నత పరిశ్రమ" అని ఖురాన్ 25:52లో చెబుతుంది.

వహీదుద్దీన్ ఖాన్,

ఫిబ్రవరి 25, 2021,
న్యూ డిల్లీ, ఇండియా.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

# 1. నిజమైన జిహాద్

దైవాన్ని తెలుసుకోవటం, ఆయనను పొందటం, మరియు ఆయనకు మరింత చేరువు అవ్వటానికి మార్గాలను సుగుమం చేసుకోవటమే నిజమైన జిహాద్.

జిహాద్ అనేది జీవితానికి సంబంధించిన ఒక వాస్తవికత. దేన్నైతే మనం అమలుపర్చటం లేక నిరంతర కృషి చేయటం అంటామో. దాని అరబీ పర్యాయపదమే జిహాద్. ఈ జిహాద్ అనేది ఒక అనిర్వచనీయ విషయమూ కాదు, అలాగే హింసకు పర్యాయపదం కూడా కాదు. సాధారణంగా చెప్పాలంటే, ఒక పనిని బలంగా మరియు సంపూర్ణంగా చేయటానికి చేసే నిరంతర కృషినే జిహాద్ అంటారు.

ఏ విషయానికైతే ఆంగ్ల భాషలో "We must **struggle** against this prejudice" అని చెప్పబడుతుందో, దానినే అరబిక్ భాషలో జిహాద్ అంటారు.

ఏదైనా ఒక లక్ష్యాన్ని సాధించాలంటే, దానికి నిరంతర సంపూర్ణ కృషి చేయటమనేది మానవ సహజ లక్షణం. దీని గురించి ఏవిధంగానైతే ప్రతి భాషలో పదాలు ఉంటాయో, అదేవిధంగా అరబీ భాషలో కూడా పదాలు ఉన్నాయి. జిహాద్ అనే పదం కూడా వాస్తవానికి అదేఅర్థం కలిగిఉంటుంది. ప్రయత్నం అనే పదానికి అరబీ భాషలో సాధారణంగా ***సయీ*** అంటారు. కాని జిహాద్ అనే పదంలో అతిశయోక్తి దాగిఉంది. అంటే చాలా తీవ్రంగా కృషి చేయటం అని అర్థం.

అయితే ఇక్కడ ఒక చిన్న వ్యత్యాసం ఉంది. అదేమిటంటే, ఎప్పుడైతే మనం కృషి లేక struggle అనే ఈ పదాన్ని ఉపయోగిస్తామో అప్పుడు ఆ పదంలో **పుణ్యము** లేక **ఆరాధన** యొక్క భావన సంతరించుకొని ఉండదు. కాని ఎప్పుడైతే జిహాద్ అనే ఈ పదం, ఇస్లామీ పారిభాషికంగా మారిపోయిందో అప్పుడు **పుణ్యము** లేక **ఆరాధన** అనే రూపాన్ని సంతరించుకుంది. ఇక్కడ కృషి చేయటమంటే కేవలం కృషిగానే పరిగణింపబడుతుంది. కాని జిహాద్ అంటే ఒక ఆరాధనగానూ, దానిలో పూర్తిగా నిమగ్నమైపోవటం ద్వారా మనిషి పుణ్యాన్ని పొందుతాడు అనే అర్థం దాగిఉంది. ఉదాహరణకు, ఖురాన్లో చెప్పబడినట్లు: "దైవమార్గంలో సాధన చేయవలసిన విధంగా సాధన (జిహాద్) చేయండి" (22:78)

# 2. నిఘంటువు పరంగా జిహాద్

జిహాద్ అనే పదానికి **జూహ్ద** అనేది మూలార్థం**.** కృషి చేయటం అని దీని అర్థం అయినప్పటికీ, దీని నైజంలోనే అతిశయోక్తితో కూడిన అర్థం కూడా దాగి ఉంది. ఉదాహరణకు: ***జహదల్ లబన్*** (ప్రయత్నం చేసి పూర్తి వెన్నను తీసుకోవటం) జిహాద్ యొక్క అర్థం కూడా ఇదే. (ఏవిధంగా కృషి చేయాలో ఆవిధంగా దైవమార్గంలో కృషి చేయండి) అని ఇదే అర్థంలో ఖురాన్లో చెప్పబడింది.

ప్రముఖ అరబీ నిఘంటువు ***లిసానుల్అరబ్*** ప్రకారం, జిహాద్ యొక్క అర్థం, అత్యంత తీవ్రంగా కృషి చేయటం అని వస్తుంది. ఉదాహరణకు ఇలా చెప్పటం జరుగుతుంది: నేను అన్నివిధాల నా పూర్తి కృషి (జిహాద్)ని చేశాను, చివరికి నేను నా కృషి (జిహాద్)లో చివరిదాకా వెళ్లిపోయాను) ఇంకా ఈ విధంగా చెప్పబడుతుంది: ఫలానా వ్యక్తి వ్యవహారంలో చేయవలసినంత కృషి (జిహాద్)ని పూర్తిగా చేసేశాడు. జిహాద్ లేక ఇజ్తెహాద్ యొక్క అర్థం: ఏదైనా ఒక పనిలో తన పూర్తి కృషిని ధారపోయటం.

పరిస్థితులనుబట్టి ఎప్పుడైనా ఈ జిహాద్ను లేక పరిశ్రమకు చెందిన ఈ ప్రక్రియ, శత్రువుతో పోరాటం వరకు కూడా తీసుకు పోతుంది. అప్పుడు బాషా ప్రయోగ పరంగానే కాని, నిఘంటువు పరంగా కాదు. దానిలో "సాయూదత" అర్థం కూడా చేరిపోతుంది. అందుకే, ఇమాం రాగిబ్అస్ఫహాని గారు, జిహాద్ పదాన్ని ఉపయోగించే మూడు రకాలను చూపించారు: 1.బహిరంగ శత్రువుతో పోరాటం, 2.సాతానుతో పోరాటం, 3.తన గొంతెమ్మ కోరికలతో పోరాటం అని.

# 3. ఖురాన్లో జిహాద్

ఇస్లాం అనుయాయులకు ఆదేశించబడిన విషయం ఏమిటంటే, ప్రజలను దైవం వైపునకు పిలిచే సందేశ కార్యంలో వారు ప్రవక్త ముహమ్మద్ వారికి తమ సంపూర్ణ సహాయాన్ని సంపూర్ణ త్యాగంతో అందించాలనేది. దైవ మార్గంలో జిహాద్ అంటే అర్థం, ప్రవక్తవారి సందేశ కార్యమే తప్ప యుద్ధం ఎంతమాత్రం కాదు.

ఏవిధంగానైతే అరబీ భాషలో ఈ జిహాద్ లేక దాని పర్యాయపదాలు ప్రయోగించబడ్డాయో, అదేవిధంగా ఖురాన్లో కూడా ప్రయోగించబడ్డాయి. అంటే, ఏదైనా లక్ష్యాన్ని సాధించటానికి అత్యంత తీవ్ర కృషి చేయటం అని అర్థం. "జిహాద్" అనే ఈ పదం ఖురాన్లో కేవలం నాలుగు సార్లు మాత్రమే ప్రయోగించబడింది. అదీకూడా "తీవ్రమైన కృషి" అనే అర్థంలో ప్రయోగించబడిందే తప్ప ప్రత్యేకంగా యుద్ధం మరియు పోరాటం అనే అర్థంలో మాత్రం కాదు.

ఈ విషయంలో ఖురాన్ మొదటి వాక్యం యొక్క అనువాదం ఈవిధంగా ఉంది: *"ప్రవక్తా! ఇలా చెప్పు, ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ బంధువులు, మీ ఆప్తులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, మందగిస్తాయేమో అని మీరు భయపడే మీ వ్యాపారాలు, మీరు ఇష్టపడే మీ గృహాలు, అల్లాహ్ కంటే, ఆయన ప్రవక్తకంటే, ఆయన మార్గంలో శ్రమించటం(జిహాద్ చేయటం)కంటే, మీకు గనక ఎక్కువ ప్రియతరమైతే, అల్లాహ్ తన తీర్పును మీ ముందుకు తీసుకువచ్చేవరకు నిరీక్షించండి. అల్లాహ్ దోషులకు మార్గం చూపడు"* –(9:24)

ఈ వాక్యంలో ముస్లింలకు, త్యాగం యొక్క అంచులవరకు కూడా వెళ్ళి, దైవ సందేశ కార్యంలో దైవప్రవక్తకు సహాయపడమని ఆదేశించటం జరిగింది. ఈ మార్గంలో తమ వ్యక్తిగత లాభాలు కోల్పోయిన, ధన వ్యాపారాలలో నష్టం సంభవించిన, శారీరక బాధలను భరించవలసి వచ్చిన, ఏదైనాసరే ఈ సందేశ కార్యంలో ప్రవక్తవారికి సహాయకులుగానే ఉండాలి. ఈ వాక్యంలో దైవమార్గంలో జిహాద్ అనే పదము వాస్తవంగా ప్రవక్త సైద్ధాంతిక యజ్ఞము కొరకు చెప్పబడిందేగాని సైనిక యజ్ఞము గురించి కాదు.

ఇక ఖురాన్లోని మరో అధ్యాయంలో ఈవిధంగా చెప్పబడింది: "మీరు తిరస్కారుల మాట వినకండి. వారితో ఖురాన్ ఆధారంగా మహత్తరమైన పోరాటం (జిహాద్) చేయండి" - (25:52)అని. ఈ వాక్యంలో, జిహాద్ అంటే సైద్ధాంతిక పరమైన జిహాద్ (పోరాటం) అని చాలా స్పష్టంగా చెప్పటం జరిగింది. ఎందుకంటే, ఖురాన్తో జిహాద్ చేయటమంటే సైద్ధాంతిక పరమైన కృషి తప్ప మరో అర్థం ఉండదు కాబట్టి. జిహాద్ అనే ఇదేపదం ఖురాన్లో మూడవసారి ఈవిధంగా

ప్రయోగించబడింది:"ఒకవేళ మీరు నామార్గంలో జిహాద్ చేయటానికి (శ్రమించటానికి) మరియు నా ప్రసన్నతను పొందటానికి బయలుదేరినట్లైతే..."–(60:1) ఈ వాక్యం మక్కా విజయానికి కొంత ముందుగానే అవతరించింది.

మదీనా నుండి మక్కాకు బయలుదేరింది యుద్ధం చేయటానికి కాదు. వాస్తవానికి అది ఒక శాంతియుత ప్రదర్శన మాత్రమే. తద్వారా హుదైబియా ఒప్పందం రూపంలో శాంతియుత ప్రతిఫలాలను పొందటానికి నిర్వహించిన ఒకమార్చ్ మాత్రమే. ఈ సందర్భంగా ఒక ముస్లిం వ్యక్తి నోటితో, ఈరోజు యుద్ధం చేయవలసిన రోజు అనే పదాలు వెలువడ్డాయి. ఇది విన్న వెంటనే ప్రవక్తవారు: కాదు, ఈరోజు శాంతి నెలకొనే రోజు అని అతనిని వారించారు.

ఇక నాలుగోవసారి జిహాద్ అనే ఈపదం ఈవిధంగా ఖురాన్లో వచ్చింది: "దైవమార్గంలో జిహాద్ (సాధన) చేయండి, జిహాద్(సాధన) చేయవలసిన విధంగా"–(22:78) ఈవాక్యంలో జిహాద్ అనగా సైద్ధాంతిక జిహాదే. ఈ వాస్తవం దాని సందర్భాన్నిబట్టే చాలా స్పష్టంగా మనకు తెలుస్తుంది.

# 4. జిహాద్ అంటే ఏమిటి?

ఒక ప్రత్యేకమైన లక్ష్యం కోసం తీవ్రంగా పరిశ్రమించటాన్నే సాధారణంగా జిహాద్ అంటారు. జిహాద్ అంటే హింసకు పర్యాయ పదం ఎంతమాత్రం కాదు. దైవ ప్రసన్నత పొందటానికి ఒక వ్యక్తి చేసే ఆరాధనా రూపం మాత్రమే.

జిహాద్ అంటే ఏమిటో తెలుసుకోవాలంటే, ముందుగా మనం తెలుసుకోవలసింది ఏమిటంటే, ఈ ప్రస్తుత కాలంలో ముస్లింలు ఏదైతే జిహాద్ అనే పేరుతో చేస్తున్నారో అది మాత్రం జిహాద్ కాదు అని తెలుసుకోవాలి. ఇవన్నీ కూడా కేవలం తమ వర్గపరమైన భావోద్వేగాల కారణంగా రేకెత్తించబడిన తిరుగుబాట్లు మాత్రమే. వీటికి తప్పుడు వ్యాఖ్యానాలు చేసి జిహాద్ అనే పేరును అంటగట్టటం జరిగింది.

జిహాద్ అంటేనే శాంతియుత పరిశ్రమ అని అర్థం తప్ప, అది యుద్ధానికి పర్యాయపదం ఎంతమాత్రం కాదు. ఎప్పుడైనా విస్తృతార్థంలో యుద్ధానికి ఈ జిహాద్ అనే పదం వాడబడుతుందేతప్ప అక్షరార్థంలోనైతే జిహాద్ మరియు యుద్ధం ఎట్టిపరిస్థితులలో కూడా ఒకటి కావు. ఈ సందర్భంగా ఖురాన్ మరియు సున్నత్ల నుండి జిహాద్కు సంబంధించిన కొన్ని పద ప్రయోగాలను ఈ క్రింద ఇవ్వటం జరిగింది:

1. ఖురాన్లో ఈవిధంగా చెప్పబడింది: “మా కొరకు తీవ్ర ప్రయత్నం (జిహాద్) చేసేవారికి మేము మా మార్గాలను చూపుతాము” –(29:69) ఈ వాక్యంలో సత్యాన్వేషణను జిహాద్ అని చెప్పటం జరిగింది. అంటే, దైవాన్ని పొందటానికి, దైవ జ్ఞానాన్ని సముపార్జించటానికి అలాగే దైవసాన్నిహిత్యం పొందటానికి చేసే కృషిని జిహాద్ అంటారు. ఇక్కడ వీటితో యుద్ధాలకుగాని, పోరాటాలకుగాని ఏవిధమైన సంబంధం కూడా లేదు.

2. ఖురాన్లో మరో చోట ఈవిధంగా చెప్పబడింది: “తమ సంపదలతో జిహాద్ చేసేవారు” –(49:15). ఈ వాక్యం ప్రకారం, ఒక వ్యక్తి తన సంపదను దైవమార్గంలో ఖర్చు చేయటం కూడా ఒక జిహాద్ కార్యమే.

3. అలాగే ఖురాన్ మరోచోట ఇలా చెబుతుంది: “ఈ ఖురాన్ ద్వారా వారితో (తిరస్కారులతో) మహత్తరమైన పోరాటం జరుపు”–(25:52). మరోవిధంగా చెప్పాలంటే, ఈ ఖురాన్ బోధనలు వ్యాపింప చేయటానికి శాంతి యుతంగా కృషి చేయమని అర్థం.

4. ఈవిషయంలో ఇస్లాం ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ వారు ఇలా ప్రవచించారు: "దైవవిధేయతలో ఉంటూ తన ఆత్మ(కోరికల)తో పోరాడేవాడు మాత్రమే నిజమైన ముజాహిద్ (కృషీలుడు)" అనిఅర్థం –(తిర్మిజీ). దీనినిబట్టి, ఒకవ్యక్తి తన గొంతెమ్మ కోరికలతో పొరాడి, సత్యమార్గంపై స్థిరంగా ఉండటం కూడా ఒక జిహాదే. వాస్తవం ఏమిటంటే ఈపోరాటం, ఆంతరంగీకంగా ఒకవ్యక్తి మదిలో జరిగేదే తప్ప, బాహ్యంగా ఏదైనా ఒక యుద్ధ మైదానంలో జరిగే పోరాటం మాత్రం కాదు.

5. ప్రవక్తవారు చెప్పినట్లు ఒక కథనం ఇలా ఉంది: "హజ్ కూడా ఒక జిహాదే" –(ఇబ్నె మాజా). దీనినిబట్టి, హజ్ యాత్ర కూడా ఒక జిహాదే అని అర్థమౌతుంది. ఆదేశించిన ప్రకారం ఒకవ్యక్తి హజ్ యాత్ర చేయటానికి చాలా కృషి చేయవలసి ఉంటుంది. కాబట్టి హజ్ కూడా ఒక జిహాదే.

# 5. ఇస్లాంలో జిహాద్ దృక్పథం

ఒకవేళ నీ ఆహాన్ని సంపూర్ణంగా త్యాగం చేసి, అన్ని రకాల అవరోధాలను అధిగమించి,
సమస్త సమస్యలను కూడా ఎదుర్కొని, సత్యంపై స్థిరంగా ఉండటమే నిజమైన జిహాద్.

జిహాద్ ధాతువు జ.హ.ద. జిహాద్ అర్థం ప్రయత్నించటం (to strive, to struggle) ఈ పదంలో అతిశయ సారంశం ఉంది. అంటే ఏదైనా పనిలో తన సంపూర్ణ ప్రయత్నాన్ని ధారబోయటం. మనిషి ఫలాన విషయంలో పరిశ్రమించాడు. అంటే 'అందులో అతిశయించదగ్గ రీతిలో ప్రయత్నం చేసేశాడు' అనే అర్థం వస్తుంది.

జిహాద్ అన్నది అతిశయ ప్రయోగం. దీనర్థం ఏదైనా పనిలో సాధ్యమైన సర్వశక్తులు వడ్డించి కృషిచేయటం. ఖురానులో- "దైవ మార్గంలో పరిశ్రమించండి. శ్రమించవలసిన విధంగా" అని (22:78) అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు.

అరబీ భాషహలో జిహాద్ వాస్తవ అర్థం - ప్రయత్నం లేదా సంపూర్ణ ప్రయత్నం. శత్రువుతో యుద్ధం కూడా జిహాద్. ఎందుకంటే యుద్ధమూ ఒక ప్రయత్న రూపమే కనుక. కాబట్టి విస్తృతార్థం శత్రువుతో యుద్ధం చేయటాన్ని కూడా జిహాద్ అని అంటారు. అయితే యుద్ధం అనే రెండవ అర్థం కోసం అరబీలో అసలు పదం - ఖితాల్ అన్నదేగాని, జిహాద్ కాదు.

శత్రువుతో యుద్ధం అన్నది ఒక యాదృచ్ఛిక ఘటన. అది ఎప్పుడైనా ఎదురు కావచ్చు, కాకపోవచ్చు. కానీ జిహాద్ అన్నది ఒక నిరంతర ప్రక్రియ. అది ఒక విశ్వాసి జీవితంలో ప్రతిదినం, ప్రతిరాత్రి ఎడతెగక ఎల్లవేళలా సాగుతూనే ఉంటుంది. ఆ నిరంతరాయ జిహాద్ ఏమిటంటే, మానవుడు తన జీవితపు ప్రతి వ్యవహారంలోనూ సర్వేశ్వరుడైన అల్లాహ్ అభిష్టంపై స్థిరంగా ఉంటాడు. ఆ నిలకడలో ఏ విషయం అడ్డు తగిలినా దాని ప్రభావం తన జీవితంపై చూపకుండా జాగ్రత్తపడటం. ఉదా:- మనో వాంచలు, లాభాల లాలస, ఆచార సంప్రదాయాల వత్తిడి, మొగమాటాల డిమాండ్లు, స్వీయ అహంకార సమస్య, సంపద వాంఛ వగైరా. ఇవన్నీ సదాచార సంపన్నతకి అడ్డుగోడలుగా నిలుస్తాయి. అలాంటి వాటన్నిటినీ దాటుకుంటూ దైవాదేశాలపై స్థిరంగా ఉండటం. జిహాద్ ప్రాథమిక అర్థం ఇదే. జిహాద్ గురించి ప్రవక్త ప్రబోధనలు చాలానే ఉన్నాయి. వాటిలో మచ్చుకు ఈ మూడిటిని గమనిచండి. ముస్నద్ అహ్మద్ హదీసు గ్రంథం నుండి -

1. ఎవరైతే దైవం కోసం తన మనోవాంఛలకి వ్యతిరేకంగా పరిశ్రమిస్తాడో అతడే ముజాహిద్ (అధికంగా శ్రమించేవాడు). -23961
2. ఎవరైతే తన మనోవాంచలకి వ్యతిరేకంగా దైవం మార్గంలో పరిశ్రమిస్తాడో అతడే ముజాహిద్ (అధికంగా శ్రమించేవాడు). -23965
3. ఎవరైతే తన మనస్సు కోరే దుష్ట కోరికలకి వ్యతిరేకంగా దైవం విధేయతలో కష్టపడతాడో ముజాహిద్ (అధికంగా శ్రమించేవాడు). -23958

ప్రస్తుత లోకం ఒక పరీక్షా కేంద్రం. అందుకే మనిషి పరిస్థితులు నిరంతరం పరీక్షకి గురౌతూ ఉండేవిధంగా ఇక్కడి పూర్తి వాతావర్ణం ఏర్పాటుచేయటం జరిగింది. ఆ పరీక్ష సందర్భాల్లో మనిషికి వివిధ ఆటంకాలు కలిగే పరిస్థితులు ఎదురౌతూ ఉంటాయి. ఉదా:- ఒక సత్యం అతని ముందు వస్తుంది. అయితే దాన్ని ఆమోదించటంలో తన స్థాయి

తగ్గిపోతున్నట్లు కనిపిస్తుంది. ఎవనిదైనా సంపద తన స్వాధీనంలో ఉన్నప్పుడు, దాని హక్కుదారునికి అందిస్తున్నప్పుడు తనకి నష్టం గోచరిస్తుంది. సమతుల జీవితాన్ని గడపటంలో తన మనస్సుపై ఒత్తిడి చేయవలసి ఉంటుంది. ఆగ్రహమూ ప్రతీకారేచ్ఛలను భరించటం, తనను చెరుపుకోవటంతో సమానమైనప్పుడు, న్యాయం పలకాలనుకున్నపుడు, ప్రజల్లో ఉన్న ప్రాధాన్యత అంతమైపోతుందనే ఆందోళన కలిగినప్పుడు, స్వార్థపూరిత వ్యక్తిత్వానికి బదులు నియమబద్ధమైన నడవడిక అవలంబించటంలో సౌకర్యాలు దూరమైపోయే పరిస్థితి కనిపించటం వగైరా.

ఈ విధంగా విభిన్న సందర్భాల్లో మాటిమాటికీ వ్యక్తి తన కోరికలను అణచవలసి ఉంటుంది. తన మనోవాంఛలను బలివ్వటం తప్పనిసరైపోతుంది. చివరికి కొన్ని సందర్భాల్లో తన అహం గొంతు కోయవలసి ఉంటుంది. ఇలాంటి సకల సందర్భాల్లో ప్రతి ఆటంకాన్నీ అధిగమిస్తూ, ప్రతి నష్టాన్ని భరిస్తూ సత్యంపై స్థిరంగా ఉండటమే అసలైన, శాశ్వతమైన మరియు ప్రాథమిక జిహాద్. ఎవరైతే ఈ జిహాద్'పై స్థిరంగా ఉంటారో వారే పరలోకంలో స్వర్గసీమకి అర్హులగా ఖరారౌతారు.

వాస్తవానికి శాంతిపూర్ణ పరిశ్రమ పేరే జిహాద్. దాని ఒక రూపమును ధర్మ పరిచయ కార్యం అంటారు. ఖురానులో - "ఈ సత్య తిరసారులను అనుసరించకు. ఇంకా వారితో ఈ ఖురాన్ ద్వారా గొప్ప జిహాద్ సాగించు!" అని (25:52) ఉంది. దీనర్థం మిథ్యా వాదులు ఏ విషయాలను నీతో ఒప్పించాలని అనుకుంటున్నారో వాటిని సుతారామూ అంగీకరించ వద్దు. అంటే ఖురాన్ ప్రబోధనలను తీసుకొని వారికి వ్యతిరేకంగా ధర్మ పరిచయ కార్యం చేయండి. అందులో తమ చివరి ప్రయత్నం వరకూ పరిశ్రమించండి అన్నది. ఈ వాక్యంలో జిహాద్ అనగా ఆద్యాంతమూ ఆలోచనా దృక్పథాల నిరూపణా కార్యమే కానీ, అదేదో అస్త్రశస్త్రాల సమరం కాదు. ఈ ప్రక్రియను ఒక్క మాటలో చెప్పాలంటే అసత్య ఖండన, సత్య నిరూపణా యజ్ఞం అని చెప్పవచ్చు.

జిహాద్, యుద్ధం అనే అర్థంలోనూ ప్రాథమికంగా శాంతిపూర్వక పరిశ్రమకి మారుపేరు అయి ఉంది. దానికి కారణం - శత్రువు తరఫున సైనిక పోరాటం సవాలు ఎదురైనప్పుడు తొలిదశలో దాని సమాధానంగా శాంతియుత స్పందనకే సకల ప్రయత్నాలూ జరుగుతాయి. ఈ విధానం సాధ్యం కానప్పుడు, అలాగే యుద్ధానికి సమాధానం యుద్ధం ఒక్కటే అవకాశం అన్న పరిస్థితి ఏర్పడినప్పుడు మాత్రమే దీనిని (శాంతిని) వదులుకొనే పరిస్థితి కలుగుతుంది.

ఈ విషయంలో హజ్రత్ ఆయిష వారి ఒక ఉల్లేఖనం (సహీహ్ బుఖారి, 3560) మనకి మార్గదర్శక నియమం కాగలదు. ఆమె - "ప్రవక్త మహనీయునికి రెండు విషయాల్లో ఒక దానిని ఎంచుకొనే పరిస్థితి ఏర్పడినప్పుడు ఆయన సులభమైన దానినే ఎంచుక్కొనేవరు" అని సెలవిస్తున్నారు. దీనర్థం ఏమిటంటే ప్రవక్త ఎదురుగా రెండు అవకాశాల ఎంపిక ఎదురైతే ఒకటి - సులువైన (Easier option) మరియు రెండు - కఠిన ఎంపిక (Harder option)లో ఎల్లాపుడూ మొదటి దాన్ని వదలి రెండవ దాన్నే అవలంబించేవారు.

ప్రవక్త మహనీయుని ఈ సంప్రదాయం (సున్నత్) జీవితానికి చెందిన సాధారణ వ్యవహారాల్లోనే కాక, యుద్ధం వంటి కఠోరమైన వ్యవహారాల్లోనూ ఉండేది. అది దాని స్వాభావం రీత్య కఠినమైన ఎంపిక స్థాయీ కలిగి ఉంటుంది. ప్రవక్త ఆదర్శ జీవిత అధ్యయనంతో ఆయన స్వయంగా తన తరఫున యుద్ధానికి ఏనాడూ చొరవ చూపలేదని తెలుస్తుంది. ఇంకా తన ప్రత్యార్థులు యుద్ధానికి పురికొలిపే ప్రయత్నం చేస్తే; ఆయన ఎల్లప్పుడూ దానిని తగిన ఉపాయం చేసి, యుద్ధాన్ని దాటవేసే ప్రయత్నం చేసేవారు. యుద్ధ నివారణకి ఎలాంటి అవకాశమూ లేనప్పుడు మాత్రమే ఆయన యుద్ధంలో పాల్గొన్నారు. ప్రవక్త ముహమ్మద్ సాప్రదాయం (సున్నత్) ప్రకారం -

ఇస్లాంలో కేవలం ఆత్మ రక్షణ యుద్ధం తప్ప, దౌర్జన్య పూర్వక యుద్ధం లేదు. అది కూడా దానిని దాటవేసే ఎలాంటి అవకాశమూ సాధ్యం కానప్పుడే.

వాస్తవం ఏమిటంటే శాంతియుత పరిశ్రమ లేక హింసాపూరిత పరిశ్రమ అనే రెండిటి నుండి ఏదో ఒక దానిని ఎంపిక చేసుకొనే సమస్య జీవితంలో ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రవక్త జీవితం చూపేదేమిటంటే ఆయన ఎల్లప్పుడూ, ప్రతి వ్యవహారంలోను హింసాపూరిత పరిశ్రమను విడనాడి, శాంతియుత పరిశ్రమను మాత్రమే స్వీకరించే వారని తెలుస్తుంది. ప్రవక్త యావత్ జీవితం ఈ నియమానికి ఒక విజయవంతమైన ఆచరణాత్మక నమూన. ఇక్కడ దానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు పేర్కొంటున్నాం:

1. ముహమ్మద్ రుషీశ్వరునిగా నియామకం అయిన వెంటనే ఆయన ముందు తలెత్తిన ప్రశ్న, ప్రస్తావిత రెండు పద్ధతుల్లో ఏదో ఒక దానిని చేపట్టాలి. మీకు తెలిసిందే రుషీశ్వరునిగా ఆయన యజ్ఞం- దైవేతర శక్తుల ఆరాధనను ముగించి, సనాతన ఏకేశ్వర ఆరాధనను పునఃప్రతిష్ట చేయటం. అరేబియా దేశానికి చెందిన మక్కా నగరంలో ఉన్న కాబా మందిరం ఒకప్పుడు ఈ ఏకేశ్వర ఆరాధన లక్ష్యంతోనే నిర్మితమయ్యింది. అయితే ప్రవక్త నియామకం కాలానికి ఏకేశ్వర ఆలయం కాస్తా 360 విగ్రహాలు పెట్టి దానిని దైవేతర శక్తుల ఆలయంగా మార్చివేసారు. దీని ప్రకారం అన్నిటికంటే ముందు - "కాబా ఆలయాన్ని విగ్రహాల నుండి విముక్తి కలిగించు!" అన్న ఆదేశంతో ఖురాన్ వాక్యం అవతరించాలి. ఇంకా, దానిని తిరిగి ఏకేశ్వరవాద కేంద్రంగా చేసి, నీ యజ్ఞాన్ని ముందుకు సాగించు అని ఉండాలి.

ఈ విధంగా పని ప్రారంభించటం ఖురైష్ వారితో యుద్ధానికి తలపడేటంతటి పనయ్యేది. ఎందుకంటే వారి నాయకత్వం అరబ్బులో స్థిరపడటానికి కారణం - వారు కాబా ధర్మకర్తలుగా ఉండటమే. సంఘటనల ఆధారంగా ప్రవక్త ముహమ్మద్ కాబా ప్రక్షాళన అనే విషయం నుండి సంపూర్ణంగా తప్పించుకుని, కేవలం ఏకేశ్వర వాదానికి చెందిన సైద్ధాంతిక సందేశం వరకే తనను తాను పరిమితం చేసుకున్నారని తెలుస్తుంది. ఇది హింసాపూరిత పద్ధతికి బదులు శాంతియుత విధానం అవలబించే సందేశహరుని మొదటి ఉదాహరణ.

2. ప్రవక్త ముహమ్మద్ అదే శాంతిపూర్ణ సూత్రంపై స్థిరంగా ఉంటూ పదమూడు సంవత్సరాల వరకు మక్కాలో తన పని చేసుకుంటూ ఉండేవారు. అయినప్పటికీ ఖురైష్ నాయకులు ఆయన పాలిట శత్రువులైపోయారు. విషయం ఎంతవరకు వెళ్లిందంటే వారి నాయకులు పరస్పరం సలహాసంప్రదింపులు చేసుకొని అందరూ కలసి ప్రవక్త ముహమ్మద్ను హతమార్చాలని తీర్మానించారు. అనుకున్నట్లే ఒకరోజు వారు ఖడ్గాలు చేతపట్టి ఆయన గృహాన్ని దిగ్బంధం చేసారు.

అందువలన ప్రవక్త, ఆయన అనుయాయుల కోసం ఇదొక బహిరంగ యుద్ధ సమస్యగా పరిణమించింది. కానీ ఆయన దైవిక మార్గదర్శకంలో చేసిన నిర్ణయం - యుద్ధాన్ని ఎదుర్కొనే పరిస్థితి నుండి తప్పించుకోవటం. కనుక ఆయన రాత్రి ఏకాంత సమయంలో మక్కా నగరం నుండి బయలదేరి, నిశ్శబ్దంగా ప్రయాణం చేస్తూ మదీనా పట్టణానికి చేరిపోయారు. ఈ సంఘటనను ఇస్లామీయ చరిత్రలో హిజ్రత్ అంటే వలస అంటారు. ఈ వలసను హింసాపూరిత విధానానికి బదులు ఒక శాంతిమయ పద్ధతిని ఎంచుకొనే ఒక సుస్పష్టమైన ఉదాహరణ అని చెప్పాలి.

3. కందకం యుద్ధం లేదా అహ్జాబ్ యుద్ధం కూడా ఈ విధమైన సాంప్రదాయానికి ఒక ఉదాహరణ. ఆ సంధర్భంలో విభిన్న తెగల ప్రజలు భారీయెత్తున కూడబలుక్కొని మదీనా పట్టణంపై దాడి చేయటానికి తరలి రావటం ప్రారంభించారు. ఇది కూడా ప్రత్యార్థుల తరపున ఒక బహిరంగ యుద్ధ చాలంజ్'గా పరిణమించింది. అయితే

ప్రవక్త అప్పుడు కూడా యుద్ధ స్థితిని నివారించటానికి రాత్రీపగలు శ్రమించి, తనకీ తన ప్రత్యార్థులకి మధ్య ఒక పొడవాటి కందకాన్ని తవ్వారు. ఆనాటి పరిస్థితుల్లో ఈ కందకం గురించి చెప్పాలంటే అడొాక (Buffer zone)గా పనిచేసింది. అందుచేత ఖురైష్ సైన్యం కందకానికి అవతల కొన్ని దినాలు వేచి, ఆతరువాత వెనుతిరిగిపోయింది. దీనిని కూడా హింసాపూరిత విధానానికి బదులు ఒక శాంతిమయ పద్ధతిని ఎంచుకొనే ఒక ఉదాహరణ అని చెప్పాలి.

4. ఇదే విధంగా సులే హుదైబియా (హుదైబియా ఒప్పందం) కూడా ఒక సాంప్రదాయం (సున్నత్) స్థాయి కలిగి ఉంది. హుదైబియా సందర్భంలో ప్రవక్త ముహమ్మద్, ఆయన అనుయాయులు మక్కా నగరంలో ప్రవేశించి, కాబా మందిరంలో ఉమ్రా ఆరాధన చేయాలనుకున్నారు. అయితే మక్కా నాయకులు హుదైబియా అనే ప్రాంతంలో ప్రవక్త బిడారాన్ని నిరోధించి, మీరు వెనుతిరిగి పోవాలసిందే ఏట్టిపరిస్థితుల్లోనూ మేము మిమ్మల్ని మక్కాలో ప్రవేశించనీయం అని హటం చేసారు. ఇది కూడా ఖురైష్ నాయకుల నుండి ఒక ఛాలంజ్. ఒకవేళ ఆయన తన సంకల్పం ప్రకారం ఉమ్రా చేయటానికి మక్కావైపు సాగితే తన ప్రత్యర్థులతో యుద్ధం రాజుకొనేది. కానీ ప్రవక్త మహనీయులు ఆ హుదైబియా వద్దనే తన ప్రయాణాన్ని ముగించి, తన ప్రత్యర్థులతో ఏకపక్ష షరతులతో శాంతి ఒప్పందం చేసుకొని తిరిగి మదీనా వచ్చేసారు. దీనినీ హింసాపూరిత విధానానికి బదులు ఒక శాంతిమయ పద్ధతిని ఎంచుకొనే ఒక ఉదాహరణ అని చెప్పాలి.

5. మక్కా విజయంతోనూ ఈ సంప్రదాయమే నిరూపితమౌతుంది. ఆ సమయములో ప్రవక్త వద్ద పదివేల మంది ఆత్మార్పణ చేయగల సహచరులు ఉన్నారు. కనుక వారు ప్రత్యర్థులతో నిశ్చయంగా విజయవంతమైన యుద్ధం చేయగలరు. అయినప్పటికీ ప్రవక్త శక్తి వినియోగ పద్ధతికి బదులు శక్తి ప్రదర్శన పద్ధతిని అవలంబించటం జరిగింది. ఆయన తన పదివేల మంది యోధులను తీసుకొని బహిరంగ ప్రకటన చేసుకుంటూ; ప్రత్యర్థులతో యుద్ధంలో తలపడి, మక్కాను వశం చేసుకొనే ప్రయత్నం చేయలేదు. దానికి బదులు; పూర్తి రహస్యంగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకొని, తన సహచరులతో అత్యంత నిశ్శబ్దంగా మక్కా నగరంలో ప్రవేశించారు. ఆయన ఈ ప్రవేశం ఎంత హటాత్తుగా చేసారంటే, ఆయనకి వ్యతిరేకంగా ప్రతిఘటన చేయటానికి ప్రత్యర్థులు ఎలాంటి ఏర్పాటూ చేసుకోలేకపోయారు. అందుకే ఏవిధమైన రక్తపాతం లేకుండానే మక్కా వశమైపోయింది. దీనిని కూడా హింసాపూరిత విధానానికి బదులు ఒక శాంతిమయ పద్ధతిని ఎంచుకొనే ఒక అత్యున్నత ఉదాహరణ అని చెప్పాలి. ఈ కొన్ని ఉదాహరణలతో అర్థమయ్యేది ఏమిటంటే సాధారణ వ్యవహారాల్లోనే కాక, అత్యంత అసాధారణ సందర్భాల్లోనూ ప్రవక్త ముహమ్మద్ యుద్ధం బదులు శాంతి అని నియమాన్నే అవలంబించారని తెలుస్తుంది. ఆయన సకల విజయాలు ఈ శాంతి సంప్రదాయానికి (శాంతిస్థాపన సున్నత్) అత్యున్నత ఆచరణాత్మక ఉదాహరణలుగా ఉన్నాయి.

ఎలాగైతే పైన పేర్కొనటం జరిగిందో దాని ప్రకారం - ఇస్లాంలో శాంతి స్థానం సర్వసామాన్య ఆజ్ఞను పోలి ఉంది. ఇంకా యుద్ధం స్థాయి కేవలం ఒక నిస్సహాయ మినహాయింపు మాత్రమే. ఈ వాస్తవికతను ముందు ఉంచి, ప్రస్తుత కాలంలో పరిస్థితి ఎలాగుందో చూడండి. ఈ విషయంలో ఆధునిక దశ, ప్రాచీన దశ నుండి పూర్తి భిన్నంగా ఉంది. పాత కాలంలో హింసాపూరిత విధానం ఒక సాధారణ స్థాయిలో ఉండి, శాంతియుత పద్ధతి అవలంబించటం అత్యంత కష్టమైన పనిగా ఉండేది. కానీ, ఇప్పటి పరిస్థితి ఒక్కపెట్టున మారిపోయింది. ప్రస్తుత కాలంలో హింసాపూరిత విధానం అత్యంత అనవసరమైనదిగా, అత్యంత అయిష్టమైనదిగా అయిపోయింది. దీనికి బదులు శాంతియుత పద్ధతికి ఏకైక ఆమోదయోగ్యమైన స్థాయి లభించింది. మరింత విశేషం ఏమిటంటే శాంతియుత

పద్ధతికి ఏవిధమైన సైద్ధాంతిక, ఆచరణాత్మక మద్దత్తు లభించిందంటే దానికి స్వయంగా ఒక అత్యంత శక్తివంతమైన విధానం అంతటి స్థాయి ఇవ్వటం జరిగింది.

ఆధునిక కాలంలో లభించిన ఈ మద్దతులో చాలా విషయాలు చేరి ఉన్నాయి. ఉదా:- భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు, ఆధునిక సమాచార మాధ్యమాలతో తన మాటను విస్తృతంగా పరివ్యాప్తి చేసే మెండైన అవకాశాలు, మీడియా శక్తిని తన పక్షాన వాడుకోవటం వగైరా. ఈ ఆధునిక మార్పులు శాంతిపూర్ణ విధానాన్ని ఒక్కపెట్టున ఆమోదయోగ్యమైనదిగానూ చేసాయి, దానితోపాటే అత్యధిక ప్రభావాత్మక విధానంగాను చేసాయి.

ఇప్పటి వరకూ చెప్పుకున్నట్లు ప్రవక్త ముహమ్మద్ సాంప్రదాయమైన శాంతిపూర్ణ విధానం ఆచరణాత్మకంగా అందుబాటు (Available)లో ఉంటే; ఇస్లామీయ పరిశ్రమలో దానినే స్వీకరించి, హింసాయుత పద్ధతిని త్యజించటం జరుగుతుంది. సమకాలీన పరిస్థితి ఏమిటంటే కాలంలో కలిగిన మార్పును బట్టి శాంతిపూర్ణ విధానం శాశ్వత ప్రాతిపధికన అందుబాటులో ఉంది. అంతేకాదు దానికి అనేక సహాయక కారకాలు (Supporting factors) లభించటంతో అది ఎంతగానో ప్రభావాత్మక స్థాయి కలిగి ఉంది. హింసాయుత విధానం కష్టతరం అయిపోవటంతోపాటు, బొత్తిగా నిష్ప్రయోజనమైనది కూడా. దానికి బదులుగా శాంతిపూర్ణ పద్ధతి సులభతరం కావటంతోపాటు, అత్యంత ప్రభావాత్మక ఫలితాత్మకం కూడా కలిగి ఉందనటం ఏ విధమైన అతిసయోక్తి కాబోదు. ఇప్పుడు శాంతిపూర్ణ పద్ధతి స్థాయి రెండు అవకాశాల ఎంపిక (Possible options)లో కేవలం ఒక్క ఎంపిక కాదు. అదొక్కటే సాధ్యమైన, పరిణామాత్మక ఎంపిక అయి ఉంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో హింసాయుత విధానం ఆచరణలో పరిత్యజించ వలసిన విషయంగా నిర్ధారితమైపోయింది. దానినే షయరియా (ధర్మశాస్త్రం) పరిభాషలో మన్సూఖ్ అంటే రద్దు చేయటం అంటారు. ఇప్పుడు ఇస్లామీయ పరివారానికి ఆచరణాత్మకంగా ఒకే ఒక్క కార్యాచరణ ఎంపిక మిగిలి ఉంది. అది- నిస్సందేహంగా శాంతిపూర్ణ విధానం. పరిస్థితిలో ఎలాంటి మార్పురావాలంటే అది తిరిగి ఆజ్ఞను మార్చేదై ఉంటే తప్ప.

పూర్వకాలంలో కొన్నికొన్ని సందర్భాల్లో హింసాయుత విధానం అవలంబించటం జరిగిందన్నది వాస్తవం. కానీ, దాని స్థాయి ఆనాటి కాలానికి సంబంధించిన కారణాలను బట్టి కేవలం అదొక బలవంతపు ఎంపిక వంటిదే. ఈనాటి కాలంలో కలిగిన పరివర్తన పర్యవసానంగా ఇక ఆ బలవంతం మిగిలిలేదు. అందుకే హింసాయుత విధానాలను అవలంబించటం అనవసరం, సాంప్రదాయేతరం (గైర్ మస్నూన్) కూడా అయిపోయింది. ఇప్పుడు సరి కొత్త పరిస్థితుల్లో కేవలం శాంతిపూర్ణ పద్ధతినే ఎంచుకోవాలి. ఇక జిహాద్ సమస్యకి ఉన్న సంబంధాన్ని బట్టి, దాని విషయంలో శాంతి స్థాయి సర్వసామాన్యమైనది. ఇంకా, యుద్ధ స్థాయి కేవలం కాలాన్ని బట్టి కలిగే అరుదైన ఒక మినహాయింపు మాత్రమే.

ప్రస్తుత కాలంలో ఈ వ్యవహారానికి సంబంధించిన గుణపాఠం గరిపే ఒక ఉదాహరణ భారతీయ నాయకుడు మహాత్మా గాంధీ (మరణం 1948) జీవితంలో లభిస్తుంది. అదే కాలమార్పిడి కారణంగా - భారత దేశంలో ఒక సంపూర్ణ రాజకీయ పోరాటం చేయటం, ఇంకా దానిని విజయవంతంగా గమ్యానికి చేర్చటం అన్నది ఆయనకి సాధ్యమయ్యింది. ఇది మొదటి నుండి చివరి వరకు హింసారహిత పద్ధతి (Non-violent method), శాంతిపూర్ణ కార్యవిధానం (Peaceful activism) అనే సిద్ధాంతాన్ని అవలంబించటంతో పరిపూర్తి అయ్యింది.

ఇస్లామీయ ధర్మశాస్త్ర సిద్ధాంతాల్లో- 'స్థల-కాలాలు మారితే దైవాజ్ఞలు మారిపోతాయి' అన్నది ప్రధానమైన ఒక సిద్ధాంతం. సర్వులకీ ఆమోదయోగ్యమైన ఈ ధర్మశాస్త్ర సిద్ధాంతం డిమాండు ఏమిటంటే, కాల-మాన పరిస్థితులు ఎప్పుడు మారిపోతాయో అప్పుడు షరియహ్ ఆజ్ఞల సరికొత్త అన్వయం (Re-application) కోసం

అన్వేషించాల్సి ఉంటుంది. తద్వారా షరియహ్ ఆజ్ఞలను కాల-మాన పరిస్థితులతో సారూప్యం చేయ సాధ్యమౌతుంది. ఏవిధంగానైతే ఈ సిద్ధాంత సంబంధం ఇతర వ్యవహారాలతో ఉందో, అదే విధంగా దాని సంబంధం యుద్ధం వంటి వ్యవహారంతోనూ నిశ్చయంగా ఉండాలి. ఆ ప్రకారంగా చూస్తే ఈ సిద్ధాంతం కోరేది కూడా హింసాయుత విధానాన్ని ఆచరణాత్మకంగా త్యజించి, కేవలం శాంతిపూర్ణ పద్ధతిని షయరియ అనుమతి స్థాయి ఇవ్వాలన్నదే.

# 6. సమకాలీన జిహాదీ ఉద్యమాలు

జిహాద్ పేరుతో ఈనాడు ఏ హింసాయుత కార్యాలనైతే కొందరు ముస్లింలు చేపడుతున్నారో, అవి ఇస్లాంలో ఏమాత్రం కూడా చెల్లుబాటు కావు. ప్రభుత్వం తరఫున కాకుండా ప్రభుత్వేతర సంస్థల తరఫున ఏ సాయుధ పోరాటాలైతే చేపట్టటం జరుగుతున్నాయో, అవన్నీ కూడా ఇస్లాంలో నిషిద్ధమైనవే. అంతేకాకుండా, ఒక ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేయకుండా, కొందరు కిరాయి వ్యక్తులతో తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా యుద్ధం చేయటం కూడా చట్టవిరుద్ధమే.

ఇటీవలి కాలంలో ఇస్లామీయ జిహాద్ పేరిట చాలా దేశాలకి చెందిన ముస్లిములు సాయుధ పోరాటాల ఉద్యమాలు సాగిస్తున్నారు. కానీ, ఏ ఉద్యమమూ దాని నాయకుడు జిహాద్ అనే పేరు దానికి పెట్టేసినంత మాత్రాన అది జిహాద్ ఉద్యమం కాజాలదు. ఇస్లాం ప్రకారం - ఏ ఆచరణ అయినా ఇస్లామీయ జీహాద్'గా పరిణమించాలంటే, అది ఇస్లామీయ షరియహ్ నిర్దేశిత షరతులకి అనుగుణంగా ఉండితీరాలి. అప్పుడు మాత్రమే ఇస్లామీయ జిహాద్ అనిపించుకొనే అర్హత దానికి లభిస్తుంది. జిహాద్'కి ఉన్న షరతులు పరిపూర్తి కాకుండా చేసే జిహాద్, ఒక ఫసాద్ (అనగా దేశంలో తిరుగుబాటు / సంక్షోభం) తప్ప, ఆచరణాత్మక జిహాద్ (అంటే లోకకళ్యాణానికి చేసే ప్రాణంతక పరిశ్రమ) మాత్రం కాజలదు. ఎవరు ఇలాంటి పనిలో నిమగ్నమౌతారో వారు ఈ పనికి జిహాద్ ప్రతిఫలం పొందలేరు. అయితే అల్లాహ్ వద్ద వారు కేవలం శిక్షకి అర్హులౌతారు.

జిహాద్'కి యుద్ధం అర్థంలో ఏయే షరతులు ఉన్నాయో వాటిని నేను నా పుస్తకాల్లో సవివరంగా రాసి ఉన్నాను. ఇక్కడ కేవలం ఒక్కమాటను వ్యక్తపరచటం తప్పనిసరి అనుకుంటున్నాను. అదేమిటంటే - జిహద్ యుద్ధం స్థాయి, ప్రతిరోజూ ఐదు పూటలు చేసే ప్రార్థన (నమాజ్), వార్షికంగా నెలరోజులపాటు పాటించే ఉపవాస వ్రతాలు (రోజా) వంటి వ్యక్తిగత ఆచరణల వంటిది కాదు. ఆ ప్రక్రియ సంపూర్ణంగా కేవలం రాజ్య వ్యవస్థకి మాత్రమే చెందిన వ్యవహారమన్నది.

జిహాద్ (యుద్ధ అర్థంలో) దాని సూత్రబద్ధమైన స్థాయి ఏమిటో ఖురాన్-హదీస్ మూలం (Text)లో సుస్పష్టంగా తెలుస్తుంది. ఉదా:- ఖురానులో ఇస్తున్న ఆజ్ఞ- "శతృవు తరఫున భయాందోళనల పరిస్థితి నెలకొంటే దానికి స్పందనగా స్వయంగా అతనికి వ్యతిరేకంగా ఎలాంటి సన్నాహాలూ మొదలెట్టకండి. దానిని అధికార బాధ్యుల (ఊలుల్ అమ్ర్) వైపునకి తరలించండి. తద్వారా వారు వ్యవహారానికి సంబంధించిన వాస్తవ స్థితిగతులను గ్రహించి, దానికి తగిన చర్య తీసుకోవటానికి" అని (4:83) అల్లాహ్ తెలియజేస్తున్నాడు. ఈ వాక్యం చూపించేదేమిటంటే, భయాందోళనలు (అంటే యుద్ధ స్థితి) ఎదురైనప్పుడు ప్రజలకి తామే స్వయంగా ప్రతిక్రియకి దిగటం ధర్మబద్ధం కాదు. వారు చేయవలసిందల్ల కేవలం దానిని నాయకునికి అందించి, ఆ తరువాత అతడు చేపట్టే పరిక్రియలో అతనికి చేదోడుగా ఉండాలన్నది.

ఇక హదీసు ఏమంటుందో చూడండి - (సహీహ్ బుఖారి, 2957) "నిస్సందేహంగా నాయకుడు డాలు వంటివాడు. యుద్ధం అతని ఆధ్వర్యంలోనే చేయాలి. అతని ద్వారా భద్రత దొరుకుతుంది" అని ప్రవక్త ముహమ్మద్ ఆజ్ఞాపిస్తున్నారు. దీనితో అర్థమయ్యేది, యుద్ధ సంబంధ ఆత్మరక్షణ పోరాటాలు ఎల్లప్పుడూ నాయకుని

మార్గదర్శకంలోనే చేయాలి. సామాన్య ముస్లిముల భాధ్యత కేవలం నాయకుని అనుసరించాలి, అతనికి సహాయపడి ప్రభుత్వ కార్యాచరణను విజయవంతం చేయాలి.

ధర్మశాస్త్రం (ఫికాహ్)లో ఈ నియమం సార్వత్రిక అంగీకారం పొందింది. సుమారుగా చెప్పుకోదగ్గ ఏ ముస్లిం పండితుడూ దీనిని విభేదించలేదు. దీని ప్రకారం - యుద్ధ ప్రకటన ఒక అధికారిక ప్రభుత్వం మాత్రమే చేయగలదు. ప్రభుత్వేతర వ్యక్తులకి, సంఘల (NGO's)కి ఆ విధమైన ప్రకటన చేసే హక్కు లేదు. అందుకే ధర్మశాస్త్రం (ఫికాహ్)లో ఈ నియమానికి ఏకగ్రీవ అంగీకారం లభించింది. అది - "యుద్ధ ప్రకటన చేయటం కేవలం సమకాలీన ప్రభుత్వాధినేత బాధ్యత".

వాస్తవం ఏమిటంటే అత్యంత సంయుక్త ఆచరణ పేరు యుద్ధం. అలాంటి కార్యాన్ని ఒక సర్వాధికార ప్రభుత్వం మాత్రమే నిర్వహించగలదు. అందుకే యుద్ధ సంబంధిత చర్య తీసుకోవటం కేవలం ప్రభుత్వానికి మాత్రమే ధర్మసమ్మతం. అందుకే ప్రజల కోసం అలాంటి చర్యకి ఉపక్రమించటం ఏవిధంగానూ ధర్మబద్ధం కాజాలదు.

ఇటీవలి విభిన్న ప్రాంతాల్లో ముస్లిములు జిహాద్ పేరిట ప్రభుత్వాలపై హింసాయుత ఘర్షణ రగిలించి ఉన్నారు. కానీ దరిదాపు ఎలాంటి మినహాయింపూ లేకుండా వాటిలో ప్రతి ఒక్క దానినీ ఫసాద్ (అంటే కల్లోలం) స్థాయి తప్ప, జిహాద్ (అనగా సంక్షేమం) స్థాయి మాత్రం కాదు. దీనికి కారణం ఏమిటంటే వారిలో ఏ ఒక్కడూ 'జిహాద్'ను ఏ ప్రభుత్వం తరఫునా అధికారికంగా నడపటం లేదు.

నేటి పరిభాషలో చెప్పాలంటే, ప్రతి జిహాద్ ఉద్యమం ప్రభుత్వేతర (NGO's) సంస్థల నుండే ప్రారంభమయ్యాయి. వాటి తరఫునే నిర్వహించటం జరుగుతుంది. వాటిలో ఏ జిహాదీ కార్యక్రమానికైన ఒకవేళ ఏ ప్రభుత్వ సహాయమైనా ఉంటే, అది కూడా అప్రకటితంగా రహస్యంగానే జరుగుతుంది. అయితే షరియత్ ప్రకారం ప్రభుత్వానికైనా జిహాద్ చేసే అధికారం లభించాలంటే నియమానుసారం దాని ప్రకటన చేయాలి (8:57). అప్రకటితంగా యుద్ధం ప్రారంభించే అధికారం ఏ ముస్లిం ప్రభుత్వానికీ లేదు.

నేటి కాలంలో విభిన్న ప్రాంతాల్లో ముస్లిముల తరఫున జిహాద్ పేరిట నడుస్తున్న కార్యాకలాపాలు ఇటీవలి పరిభాషలో చెప్పాలంటే వాటిలో ఒకటి - Gorilla war, వంటిది లేక రెండు - Proxy war వంటిది. ఈ రెండు విధాలైన యుద్ధాలూ నిశ్చయంగా ఇస్లాంలో అధర్మం. గొరిల్లా వార్ ఎందుకు నిషిద్ధమంటే అధికారికంగా కాక, అనధికారికంగా జరుగుతుంది కనుక. ఇక, ప్రాక్సీ వార్ నిషిద్ధానికి కారణం - ఏదైనా ప్రభుత్వం దానిని అప్రకటితంగా చేయించటంలేదు. అప్రకటిత యుద్ధమైతే ఇస్లాంలో ధర్మసమ్మతం కాదు.

## 7. జిహాద్ మూడు రకాలు

దైవ సందేశాన్ని మానవాళికి అందించి, తద్వారా దేవుని ప్రసన్నత పొందటానికి ఆయన మార్గంలో సుస్థిరంగా ఉంటూ నిరంతర శాంతియుత పరిశ్రమ చేయటాన్నే జిహాద్ అంటారు. అంతేకాకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ గతంలో మాదిరిగానే వర్తమానంలో కూడా శాంతియుతంగా ఉండటాన్నే జిహాద్ అంటారు.

ఇస్లామీయ జిహాద్ ఒక అనుకూల, నిరంతర ప్రక్రియ. అది విశ్వాసి జీవితంలో ఎల్లప్పుడూ సాగుతూనే ఉంటుంది. దాని ఆచరణా విభాగాలు మూడు ఉన్నాయి. వాటిలో...

1. మానసిక జిహాద్. అంటే, తనలో చెలరేగే ప్రతికూల భావోద్వేగాలపై, తన అంతర్గతంలోని వ్యర్థమైన్న కోరికలపై నియంత్రణ సాధించటం. ఇంకా ఎల్లవేళలా సర్వేశ్వరుడైన అల్లాహ్'కి ఇష్టమైన జీవితంపై సుస్థిరంగా ఉండటం.
2. సందేశ జిహాద్. అనగా దైవిక సందేశాన్ని యావత్ మానవాళికి అందించటం. దాని నిమిత్తం ప్రజల పట్ల ఏకపక్ష సానుభూతి కలిగి ఉంటూ, వారి మేలును కాంక్షిస్తూ సందేశాన్ని అందించే పరిపూర్ణ ప్రయత్నం చేయటం. ఇదొక మహోన్నత కార్యం. అందుకే ఖురానులో దానిని గొప్ప జిహాద్'గా పేర్కొనటం జరిగింది.
3. ప్రత్యర్థులతో జిహాద్ అంటే సత్యధర్మ వ్యతిరేకులను ఎదుర్కొనటం. ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మాన్ని భద్రంగా, సుస్థాపితంగా ఉంచటం. ఈ జిహాద్ గతంలోనూ వాస్తవానికి ఒక శాంతిపూర్ణ ప్రక్రియ అయి ఉండింది. ఇంకా ఇప్పుడు కూడా ఉంది. దీని ప్రకారం జిహాద్ ఒక శాంతిపూర్ణ పరిశ్రమ అయి ఉంది తప్ప, వాస్తవానికి అది ఏమాత్రమూ రణాత్మక కలాపం కానేకాదు.

# 8. జ్ఞానపరమైన జిహాద్

ప్రవక్త ముహమ్మద్ వారి ఒక ప్రవచనాన్ని పదాల యొక్క సాధారణ తేడాతో హదీసు గ్రంథాలలో పొందుపరచటం జరిగింది. దీని ప్రకారం, ప్రవక్తవారు ఏమన్నారంటే, **"నా అనుచర సంఘంలో ఒక వర్గం ఖచ్చితంగా ఒకటి ఎల్లప్పుడూ ఉంటుంది, అది సత్యం కొరకు యుద్ధం చేస్తూనే ఉంటుంది"** అని.

ఈ హదీసులో యుద్ధం అనే పదం స్పష్టంగానే వాడటం జరిగింది. అయితే, ఇమామ్ బుఖారి మాత్రం (హిజ్రీ,194-256) ఈ హదీసును యుద్ధం అనే అర్థంలో కాకుండా, జ్ఞానపరమైన జిహాద్ అనే అర్థంలో తీసుకున్నారు.

ఈ హదీసును ఇమామ్ బుఖారిగారు దేని ఆధారంగా తీసుకున్నారో, దాని మకుటాన్ని(అనువాద ఆధారంగా) ఈ పదాల ఆధారంగా తీసుకున్నట్లు తెలియజేస్తున్నారు: ప్రవక్తవారి ఈ ప్రవచనం ఈవిధంగా ఉంది: **"నా అనుచర సంఘంలో ఒక వర్గం ఎల్లప్పుడూ సత్యంపై నిలకడగా ఉంటూ, యుద్ధం చేస్తూనే ఉంటుంది. అంటే జ్ఞానవంతులు అని దీని అర్థం".** - (కితాబ్ అల్ ఇతెసామ్)

ఇమామ్ బుఖారివారి ఈ అనువాదం ఆధారంగా తెలుస్తున్న విషయం ఏమిటంటే, హదీసులో పేర్కొన్న "యుద్ధం" అనే ఈ పదాన్ని ఆయన దాని అక్షరార్థంలో తీసుకోలేదు. దానికి బదులుగా "జ్ఞాన పోరాట యోధులు" అని ఆయన భాష్యం చెప్పారు. అంటే, జ్ఞానమార్గం ద్వారా దైవ సందేశాన్ని అందిస్తూ ధార్మికసేవ చేసే యోధులని అర్థం.

దీనికి కారణం ఏమిటంటే, స్థిరంగా మరియు నిరంతరంగా కొనసాగే విషయం ఏదైనా ఉందంటే, అది కేవలం జ్ఞానపరమైన జిహాద్ (పోరాటం) మాత్రమే. యుద్ధం అనేది ఎల్లప్పుడూ ఉండే కార్యం కాదు. అందుకే అబూబక్ర్ అల్ జసాసిరాజీ హనఫీ (మరణం: హిజ్రీ,379) రాస్తూ, జ్ఞానపరమైన జిహాద్ (పోరాటం) అసలైన జిహాద్ మరియు శారీరకమైన లేక సాయుధపరమైన జిహాద్ (పోరాటం) అనేది కేవలం దానిలో ఒక భాగం మాత్రమే

- (అహ్కాముల్ ఖురాన్, 3వ భాగం, 119వ వరుస)

జ్ఞానపరమైన జిహాద్ యొక్క అతిపెద్ద తార్కాణం ఏమిటంటే, ఇస్లాం యొక్క సాక్ష్యాన్ని ప్రజలకు పూర్తి ఆధారాలతోసహ నిరూపించటం. దీనికి వ్యతిరేకంగా వచ్చే జ్ఞానపరమైన అభ్యంతరాలను మహోన్నత జ్ఞానం ఆధారంగా ఆ అభ్యంతరాలను తుడిచివేయాలి. అలాగే ఇస్లాంను ఒక సైద్ధాంతిక ధర్మంగా ప్రజల ముందు తీసుకురావాలి.

- ( మౌలానా వహీదుద్దీన్ ఖాన్, అర్ రిసాలాహ్, అక్టోబర్, 2000)

# 9. శాంతికి గల ప్రాముఖ్యత

శాంతి పరిరక్షణ కోసం శాంతిని స్థాపించినట్లైతే, అప్పుడు అసంఖ్యాకమైన అవకాశాల
తలుపులు తెరచుకుంటాయి. అప్పుడు న్యాయం అనేది దానంతట అదే లభిస్తుంది. ఒక
వ్యక్తిగాని లేక ఒక వర్గంగాని, ఎప్పుడైతే అందుబాటులో ఉన్న అవకాశాలను
అందిపుచ్చుకుంటుందో, అప్పుడు మాత్రమే న్యాయాన్ని పొందుతుంది.

ఖురాన్లోని నాల్గవ అధ్యాయనంలో ఈవిధంగా ఉంది:“సయోధ్యయే అన్నిటికన్నా ఉత్తమం” (4:128) సయోధ్య అంటేనే శాంతికి ప్రతిరూపం. ఎక్కడైతే సయోధ్య ఉంటుందో అక్కడ శాంతి ఉంటుంది. మరెక్కడైతే సయోధ్య ఉండదో అక్కడ శాంతి కూడా ఉండదు. ఈ కారణం చేతనే ఇస్లాంలో శాంతిని ఒక మహోన్నత సత్కార్యం (summum bonum) అని చెప్పటం జరిగింది.

సాధారణంగా ప్రజలు న్యాయాన్ని (justice) ఒక గొప్ప విషయంగా భావిస్తారు. కాని వాస్తవం ఏమిటంటే, న్యాయం యొక్క స్థితి కేవలం ఒక భావాత్మకమైన ప్రామాణికం మాత్రమే. అయితే అసలు ప్రశ్న ఏమిటంటే, ఈ భావాత్మక ప్రామాణికం ఆచరణాత్మకంగా ఎలా సాధ్యపడుతుందంటే, “కేవలం శాంతి ద్వారా మాత్రమే” అనేది. శాంతి ద్వారా అవకాశాలు అనేవి తెరచుకుంటాయి. న్యాయం అనేది ఏ ఒక్కరికి కూడా దానంతట అదే దొరికిపోదు. ఏదైనా ఒకవర్గం అవకాశాలను అన్వేషించి, వాటినిపొంది, వాటిని వివేకవంతంగా వినియోగించుకున్నప్పుడు మాత్రమే న్యాయం అనేది లభిస్తుంది.

ప్రస్తుత కాలంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు న్యాయం కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారు. కాని వారు తమకు లభించవలసిన న్యాయాన్ని పొందటంలో విఫలమైపోతున్నారు. దీనికి కారణం కేవలం వారు తప్పుడు కార్యాచరణ విధానాన్ని(wrong method)అవలంభించటమే. వాస్తవం ఏమిటంటే, ఈ యావత్ ప్రపంచంలో కేవలం కార్యాచరణ విధానానికి (methodology)కి మాత్రమే ప్రాముఖ్యత ఉంది. ఏదైనా ఒక అనుకూల (positive)ప్రక్రియ కూడా తప్పుడు విధానం కారణంగా చెడిపోయే ప్రమాదం ఉంది. ఈ సూత్రం ఎంత సర్వసామాన్యమైనదంటే, దీని నుండి ఏ ఒక వర్గానికి కూడా మినహాయింపు (exception)లేదు.

న్యాయాన్ని కాంక్షిస్తున్న ఏ వర్గమైన సరే, అది ముందుగా తనవైపు నుండి శాంతిని స్థాపించటానికి కృషి చేయాలి. శాంతి అనేది ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందంటే, దానిని ఎటువంటి స్థితిగతులలో కూడా స్థాపించవలసిందే. దాని గురించి

ఎంత మూల్యం చెల్లించినా తక్కువే. శాంతి అనేది ఇరువైపుల నుండి ఎన్నటికీ స్థాపించబడదు. శాంతి అనేది ఎల్లప్పుడూ, ఏకపక్ష సహనం పునాదిపైనే స్థాపించబడుతుంది. శాంతి నెలకొనటానికి ఇదితప్ప మరోవిధానం లేనేలేదు.

ప్రకృతి వ్యవస్థ, అవకాశాల(opportunities)పై ఆధారపడి ఉంటుంది. ప్రకృతి వ్యవస్థ ద్వారా ఎల్లప్పుడూ అత్యధికంగా అవకాశాలు లభిస్తూ ఉంటాయి. హింసాద్వేషాల వాతావరణం ఈ ప్రకృతి అవకాశాలకు trap-door లాంటిది. ప్రకృతి ఆకాంక్ష ఏమిటంటే, మానవుడు ముందుగా హింసాద్వేష trap doorను జరుపుకోవాలి. ఈ trap door జరిగిన తక్షణమే అవకాశాలు ఒక వరదలా విరుచుకు పడతాయి. ఈ అవకాశాలు ఇటు లౌకికమైనవైనా కావచ్చు, లేక అటు ధార్మికమైనవైనా కావచ్చు.

అవకాశాల లౌకిక వినియోగం ఏమిటంటే, ప్రజలు విద్యా మరియు వాణిజ్యం లాంటి నిర్మాణాత్మక రంగాలలో నిమగ్నమైపోయి, విరివిగా లభిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుంటూ, అన్నివిధాలైన అభివృద్ధులను పొందుతారు. ధార్మిక అవకాశాల ఉపయోగం ఏమిటంటే, దైవ విశ్వాసులు ఈ అవకాశాలను సంస్కరణా యజ్ఞముకై వినియోగించాలి. ఈ సంస్కరణా యజ్ఞములో నిమగ్నమైపోయి, తమను మహోన్నత దైవిక వరాలకై అర్హులను చేసుకోవాలి.

# 10. హింస అలంకరణ

పరిపూర్ణార్థంలో హింస అనేది ఒక విధ్వంశకర చర్య. ఈ హింసాయుత చర్యలవల్ల యావత్ చరిత్రలో ఏ ఒక వ్యక్తికిగాని, లేక ఏ ఒక వర్గానికిగాని ఎటువంటి అనుకూల విజయం కూడా లభించలేదు. ఎవరైనా ఒక వ్యక్తిగాని, లేక ఒక సమూహంగాని ఇటువంటి హింసాయుత చర్యలను చేపట్టినప్పుడు వారు కేవలం విచ్ఛిన్నాన్నే తప్ప, ఏవిధమైన నిర్మాణాత్మక విజయాన్ని పొందలేదు. అయినప్పటికీ ప్రజలు ఎందుకు ఈ హింసాయుత క్రియలకు తరచుగా పాల్పడుతున్నారని ప్రశ్నిస్తే, దానికి సమాధానం ఏమిటంటే, కేవలం దానికి (జిహాద్ అనే) షైతాని అలంకరణ మాత్రమే. ఖురాన్లో చెప్పబడినట్లు, షైతాన్ పని ఏమిటంటే, ఒక తప్పుడు విషయాన్ని వాడు అందమైన పదాలతో అలంకరించి చూపించటమే. వాడు కల్లోలాన్ని సంస్కరణ అని నామకరణం చేస్తాడు (15:39). ఈవిధంగా షైతాన్ ప్రజల మస్తిష్కాలను ప్రభావితం చేసి, ఏదైతే మీరు చేయాలనుకుంటున్నారో అది ఎంతమాత్రం హింసకాదు సరికదా అది ఒక పవిత్రమైన జిహాద్ అనే కల్పిత నమ్మకాలలో నిమగ్నం చేసేస్తాడు. ఇది అమరగతి పొంది, సరాసరి స్వర్గానికి వెళ్లిపోయే మార్గమని నమ్మ బలుకుతాడు. ఈవిధంగా ప్రజలు ఈ షైతాని అలంకరణకు బలైపోయి, హింసాయుత చర్యలకు పాల్పడతారు. వారు ఒక తప్పుడు పనిని చేస్తూ ఉంటారు. కాని, షైతాన్ వారిని మీరు చాలా మంచి పని చేస్తున్నారు అని ప్రలోభ పెడతాడు.

ఈ షైతానీ అలంకరణ నుండి తప్పించుకునే మార్గం కేవలం ఒకటంటే ఒక్కటే ఉంది. అదేమిటంటే, తాము చేస్తున్న కార్యాన్ని ఫలప్రదమైన కోణంలో పరిశీలించాలి. ఒకవేళ హింసాయుత చర్య విచ్ఛిన్నానికి దారితీసి, తద్వారా మంచి అవకాశాలు కూడా దెబ్బతింటున్నట్లైతే, అప్పుడు అది షైతాని అలంకరణ యొక్క ప్రతిఫలం అనే నిర్ణయానికి వచ్చి, పశ్చాత్తాపం చెంది, దైవానితో క్షమాపణ కోరి, దానినుండి దూరంగా వెళ్లిపోవాలి.

వాస్తవం ఏమిటంటే, హింస అనేది స్వతహగానే పనికిరాని ఒక చర్య. దీని ద్వారా ఏవిధమైన సంస్కరణ కూడా జరగదు సరికదా మరింత నష్టమే సంభవిస్తుంది. హింస జంతు ప్రవృత్తి కలిగిన ఒక ఆటవిక చర్యే తప్ప, మానవత్వపు చర్య ఎంతమాత్రం కాదు. ఇది ఎల్లప్పుడు కూడా ఈర్ష్యా ద్వేషాలతో, పగ సాధింపులతో జనిస్తుంది. కాబట్టి ఈ దుర్గుణాలను మీలో నుండి తీసి పడేయండి. అప్పుడు షైతాన్ ఎన్నటికీ మీపై ఆధిపత్యాన్ని సాధించజాలడు.

# 11. ప్రతిచర్య అనేది ఇస్లాంలో లేనే లేదు

ప్రతిచర్య అనే సిద్ధాంతమే ఆద్యాన్తం ప్రకృతి విరుద్ధం. హింసాయుత చర్యకు పాల్పడటం కన్నా, అప్పుడున్న పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని, అనుకూల ఆలోచనతో, నిర్మాణాత్మక పద్ధతిలో, ఇస్లాం చూపే విధానాన్ని చేపట్టి, ఫలవంతమైన ప్రతిఫలాన్ని సాధించాలి.

చాలామంది యుద్ధం మరియు హింసలో మునిగి ఉన్నారు. వ్యక్తిగత స్థాయిలోనూ మరియు సామూహిక స్థాయిలోను కూడా. ఒకవేళ వారిని, మీరు ఎందుకు ఈ విచ్ఛిన్నకర కార్యానికి పాల్పడుతున్నారని ప్రశ్నించినట్లైతే, వారు ఇలా సమాధానం ఇస్తారు - "ఇదైతే సహజమైన ఒక ప్రతిచర్య. ఎప్పుడైతే ఒక వర్గానికి వ్యతిరేకంగా దాడులు మరియు అన్యాయపు విధానాలు జరుగుతున్నాయో, అప్పుడు ఆ వర్గీయులలో వాటికి వ్యతిరేకంగా ప్రతిచర్యలు (reactions) మొదలౌతాయి. తుపాకులు, బాంబులు, చివరికి ఆత్మాహూతి బాంబు దాడులు కూడా జరుగుతాయి. ఒకవేళ మా ఈ హింసాత్మక చర్యలు అంతం కావాలంటే, ముందుగా ప్రత్యర్థుల నుండి జరుగుతున్న దాడులు మరియు అన్యాయాలు అంతంకావాలి. లేదంటే, మా తరఫున ఈ హింసాత్మక ప్రతిచర్యలు కొనసాగుతూనే ఉంటాయి. ప్రతిచర్య(reaction)ను ఆపాలనుకుంటే, ముందుగా చర్య(action)ను ఆపాలి. ఈవిషయంలో కేవలం ఒక వర్గానికి మాత్రమే హితబోధ చేస్తే సరిపోదు" అని.

ప్రతిచర్య అనే ఈ ఫిలాసఫి ఎదైతేఉందో, అది ఆద్యాంతం అసహజ (unnatural)ఫిలాసఫియే. ఈ ప్రతిచర్యా సిద్ధాంతాన్ని సమర్ధించేవారి అసలు తప్పు ఏమిటంటే, వారు తమ మస్తిష్కంలో చర్య(action)యొక్క తప్పుడు కొలమానాన్ని నిర్ణయించుకొని ఉన్నారు. చర్య (action) తరువాత ఎదురయ్యే పరిణామాలను (results)ను గ్రహించటమే చర్య యొక్క నిజమైన కొలమానం. ఒక కార్యాన్ని శవ్యంగా గుర్తించటమంటే, ఆ కార్యాన్ని అమలు పరిచేవారికి అది లాభదాయకమై ఉండాలి. ఒకవేళ అది లాభదాయకమై ఉండకపోతే అది ఖండనార్హ మౌతుంది.

వాస్తవం ఏమిటంటే, ఏదైనా ఒక చర్య ఉందంటే, దానివలన లాభదాయకమైన ప్రతిఫలం లభించాలి. లేదా, దానిని నిర్వర్తించేవానికి ప్రతికూల ప్రతిఫలం(counterproductive)గానైనా మారాలి. ఈవిషయంలో మూడవ మార్గం మరొకటి ఏదీ లేనేలేదు. లాభదాయకమైన చర్యనే చేపట్టటం వివేకవంతమైన చర్య అవుతుంది. అలా కాని ఎడల దానివలన కేవలం మరింత విచ్ఛిన్నంతప్ప మరేమీఉండదు. విచ్ఛిన్నకర చర్యలను ద్విగుణీకృతం చేసే పనులు ఏమాత్రం కూడా తెలివైనపనులు కాజాలవు. ఏదైనా ఒకచర్య విషయంలో ప్రతిచర్యకు పాల్పడటం ఆ చర్యకు సమాధానం కాదు. ఆ చర్యకు వాస్తవ సమాధానం ఏమిటంటే, అక్కడి పరిస్థితిని సంపూర్ణంగా తెలుసుకోవాలి. ఆ తరువాత అనుకూల దృష్టితో ప్రతిఫలాత్మక ప్రణాళికను రూపొందించాలి. ఢీ కొనటానికి బదులు నిర్మాణాత్మక సూత్రాలపై తమ చర్యను ప్రారంభించాలి. ఇది మాత్రమే ఇస్లాం చూపే నిజమైన విధానం.

# 12. చిన్న జిహాద్ – పెద్ద జిహాద్

ఆత్మ రక్షణార్థం, సుస్థిరమైన ఒక ప్రభుత్వం చెప్పట్టే యుద్ధం తాత్కాలికమైన జిహాద్. దీనికి భిన్నంగా, దైవ మార్గంపై స్థిరంగాఉంటూ దైవ ప్రసన్నత పొందటానికి తన మనోవాంఛలతో చేసే జిహాద్ నిరంతర జిహాద్. దీనినే ఒకవ్యక్తి తన జీవితాంతం చేసే వివేకవంతమైన పరిశ్రమ అంటారు.

ఒక ప్రవచనం ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ వారు ఒక యుద్ధం నుండి మదీనాకు తిరిగి వచ్చి ఈవిధంగా చెప్పారు: “మనము ఒక చిన్న జిహాద్ నుండి ఒక పెద్ద జిహాద్ వైపునకు వెళుతున్నాము” అని. దీని అర్థం ఏమిటంటే, “మనం తాత్కాలికమైన జిహాద్ నుండి నిరంతర జిహాద్ వైపునకు వెళుతున్నాము” అని. (We have come back from temporary jihad to the permanent jihad).

విషయాన్ని లోతుగా పరిశీలిస్తే, ఈ తాత్కాలిక జిహాద్ అంటే, ఆత్మ రక్షణార్థం చేసే జిహాద్ (defensive jihad) అని అర్థం. ఇది ఎప్పుడొగాని సంభవించదు. ఇక నిరంతర జిహాద్ అంటే, ఆధ్యాత్మిక జిహాద్ (spiritual jihad) అని అర్థం. ఇది ప్రతి మనిషి యొక్క జీవితంలో నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. ఇదే విషయాన్ని మరో ప్రవచనములో ఈవిధంగా చెప్పటం జరిగింది: “ఏవిధంగానైతే మీరు మీ శత్రువుతో జిహాద్ (పోరాటం) చేస్తారో, అదేవిధంగా మీ కోరికలతో కూడా జిహాద్ (పోరాటం) చేయండి.

శత్రువుకు వ్యతిరేకంగా జిహాద్ (పోరాటం) చేయటం అనేది తాత్కాలికమైనది. అది, ఒక రాజ్యాంపై ప్రత్యర్ధి దాడి చేసినప్పుడు దాని నుండి తప్పించుకోవటానికి చేసే ఆత్మ రక్షణార్థ జిహాద్ (పోరాటం). ఈ పోరాటంలో కేవలం **సుశిక్షితులైన** కొందరు సైనికులు మాత్రమే పాల్గొంటారు తప్ప మొత్తం ముస్లిం సమాజం మాత్రం కాదు. దీనికి బదులు తన కోరికలకు వ్యతిరేకంగా చేయవలసిన వ్యక్తిగత జిహాద్ ఒకటుంది. దానిని ప్రతీ దైవవిశ్వాసి కూడా తప్పకుండా తన జీవిత పర్యంతం చేస్తూనే ఉండాలి.

వాస్తవం ఏమిటంటే, ఈ ప్రస్తుత ప్రపంచం ఒక పరీక్షా ప్రపంచం. కాబట్టి, ఈ లోకంలో ఏపని చేయాలన్న ముందుగా తన మనోకాంక్షలతో పోరాటం చేయవలసి ఉంటుంది. ఆ విధంగా చేయలేని వ్యక్తి మనోకాక్షలతో జిహాద్ చేసే తన బాధ్యతలో సఫలుడు కాలేదు.

ఉదాహరణకు మీరు ఎవరైనా ఒక వ్యక్తికి ***"అస్సలాము అలైకుం"*** **"మీకు శాంతి కలుగును గాక"** అని అన్నారే అనుకోండి, మీకు ఎంతో పుణ్యం లభిస్తుంది. ఒక ప్రవచనం ప్రకారం, ఇది ఎంత పెద్ద కార్యం అంటే, సలాం చేయటం వలన ఆ వ్యక్తికి స్వర్గ శుభవార్తనే ఇవ్వటం జరిగింది. కాని ప్రస్తుత ప్రపంచంలో మనిషి తన తోటివారితో ఉన్నప్పుడు అతనికి తరచుగా ఇతరులతో అనేక ప్రతికూల మాటలను వినవలసి వస్తుంది. ఈవిధంగా ప్రతివ్యక్తి హృదయంలో కూడా ఇతరుల విషయంలో ఫిర్యాదుల చిట్టా నిండిపోయి ఉంటుంది. వాస్తవానికి ఇటువంటి పరిస్థితుల్లో, ఏ వ్యక్తి అయితే ముందుగానే తన హృదయాన్ని అన్నివిధాలైన ప్రతికూల భావాలనుండి పరిశుభ్రంగా ఉంచుకోవటమే కాకుండా ప్రజల శ్రేయస్సును అత్యంత తీవ్రంగా కాంక్షిస్తాడో, కేవలం ఆ వ్యక్తి మాత్రమే "అస్సలాము అలైకుం" అని చెప్పగలడు. ఒకవేళ మనం ఈ విషయాన్ని పరిశీలించి నట్లైతే, ఇది చాలా కష్టతరమైన కార్యం. దీనికి చాలచాలా కృషి చేయవలసి ఉంటుంది. ఈ అత్యంత తీవ్రమైన కృషినే జిహాద్ అనే పదంతో నిర్వచించటం జరిగింది.

ఇలాగే మరో హదీసులో ఈవిధంగా ఉంది **"సర్వేశ్వరునికే స్తోత్రం అనే సద్వచనం తరాజును నింపేస్తుంది"**. ఆలోచిస్తే ఇది కూడా ఏమంత తేలికైన విషయం కాదు. వాస్తవానికి, దేవునికే స్తోత్రం అని నిజాయితిగా చెప్పటానికి చాలా పెద్ద మేధోపరమైన చర్య ఎంతైనా అవసరం ఉంటుంది. అల్హందులిల్లాహ్ అని చెప్పటం అంటే, సర్వేశ్వరుడు చేసిన మహోపకారాలకుగాను అతనికి కృతజ్ఞత చెప్పటం. దేవుని ఈ ప్రసాదితాలు మనిషికి నిరంతరం అసంఖ్యాకంగా దొరుకుతూ ఉంటాయి. ఇవి ప్రతి మనిషికి కూడా స్వతహాగానే అప్రయత్నంగా దొరుకుతాయి. కాబట్టి మనిషి వీటిని సామాన్యమైనవిగా భావించి, నిర్లక్ష్యం చేస్తాడు. చివరికి ఇవి దైవ ప్రసాదితాలనే విషయాన్ని కూడా మరచిపోతాడు.

ఇటువంటి పరిస్థితుల్లో అల్హందులిల్లాహ్(సర్వేశ్వరునికే కృతజ్ఞతలు)అని చెప్పటానికి ఒకమనిషి "మేధోపరమైన జిహాద్" చేయవలసి ఉంటుంది. అలాంటప్పుడు ఆ వ్యక్తి, తన మేధోపరమైన శక్తులను కార్యాచరణలో తెచ్చి, ఏమరపాటును తన జ్ఞాపకములోనికి తెచ్చుకోవలసి ఉంటుంది. తన భావోద్వేగాలను సరిక్రొత్త దిశలో పెట్టాలి. తన ఆలోచనా శక్తులను జాగృతం చేయటానికి అతను ఒక సైనికుడు(ముజాహిద్) అయిపోవాలి. అప్పుడు మాత్రమే ఆ వ్యక్తి నోట నుండి దైవ స్తోత్రగానం వెలువడుతుంది. తద్వారా అతని తరాజు పళ్ళాలు నిండుతాయి.

మనిషిలో వివిధ రకాల కోరికలు ఉంటాయి. ఆశ, ఆత్మదురభిమానం, ఇతరులను చిన్నచూపు చూడటం, అసహనం, కోపం, పగ తీర్చుకోవటం వంటి మొదలైన ప్రతికూల విషయాలు ఉంటాయి. ప్రతిక్షణం మనిషి వీటి ప్రభావానికే గురైఉండి, వాటిలో కొన్నిటిని తనకు ఇష్టమైనవిగా చేసుకుంటాడు. ఉదాహరణకు, ఆస్తిపాస్తులు, హోదా, సంతానం మొదలైనవి. వీటన్నిటిని తాను సంపూర్ణంగా అనుభవించాలనే కోరిక ప్రతి మనిషిలో కూడా తీవ్రంగా ఉంటుంది.

ద్వేషం మరియు ప్రేమ యొక్క ఈ వివిధ భావోద్వాగాలు ప్రతిక్షణం మనిషిపై ఆవరించిఉంటాయి. మనిషి ఏమి ఆలోచించినా వీటి ప్రభావం ఆధారంగానే ఆలోచిస్తాడు. ప్రయత్నంగానో లేక అప్రయత్నంగానో మనిషి తన జీవిత ప్రణాళికను ఈ భావోద్వేగాల ప్రకారమే రూపొందించుకుంటాడు. ఇటువంటి పరిస్థితుల్లో మనిషి, తన దృష్టిని కేంద్రీకృతం చేసి, తాను ఋజుమార్గం నుండి తప్పిపోకుండా నిరంతర కృషి చేయటమే వాస్తవానికి ఒక జిహాద్. ఈవిధమైన తీవ్రతర కృషినే ప్రవచనంలో, ఆత్మతో జిహాద్ (ఆత్మప్రక్షాళనా పోరాటం) అంటారు.

# 13. ముగింపు

జిహాద్ అనే పదం ఒక అరబీ పదం. శాంతియుత పోరాటాన్నే (peaceful struggle)నే జిహాద్ అని చెప్పటం జరిగింది. ఈ శాంతియుత నిరంతర పరిశ్రమ (జిహాద్) ఉద్దేశ్యము వాస్తవంగా సంస్కరణ యజ్ఞమే (25:52)


సంస్కరణా కార్యము వాస్తవానికి సైద్ధాంతిక (ideological struggle) పరిశ్రమ. ఇది ఎంతో విస్తృతమైనకార్యం. దీనికి విభిన్న ఆకాంక్షలు ఉన్నాయి. సంస్కరణా యజ్ఞాన్ని ఎప్పుడైతే దాని అభిలాష మేరకు ఆంక్షలతో నెరవేర్చే ప్రయత్నం చేస్తారో, అప్పుడు అది ఒక మహోన్నత సంఘర్షణగా మారిపోతుంది. అందుకే దానిని జిహాద్ అని కూడా పిలవటం జరిగింది.

వాస్తవానికి జిహాద్ అంటే అర్థం ఇదే. అయితే దీనికున్న విస్తృతార్థంలో కొన్ని సందర్భాల్లో, జిహాద్ అంటే యుద్ధం అనే అర్థం కూడా ఉంది. అయితే జిహాద్ మరియు యుద్ధం అనే వాటికి సంబంధించిన ఆజ్ఞల్లో, వాటి విధివిధానాల్లో భూమ్యాకాశాలంతా వ్యత్యాసం ఉంది. సంస్కరణ జిహాద్ యొక్క అసలు లక్ష్యం ప్రత్యర్థి యొక్క ఆలోచనను మార్చటం అయితే, యుద్ధం యొక్క లక్ష్యం కేవలం ప్రత్యర్థిని సర్వనాశనం చేయటం మాత్రమే.

జిహాద్ మరియు యుద్ధం అనే వీటిమధ్య ఉన్న ఒక పునాది కరమైన (fundamental)వ్యత్యాసం ఏమిటంటే, సంస్కరణ జిహాద్ అనేది ఒక సార్వత్రిక ఆజ్ఞ. ఈ సంస్కరణా జిహాద్ను నిరంతరం, అన్ని పరిస్థితుల్లో కూడా నిర్వర్తించాలి. దీని లక్ష్యం కేవలం సర్వేశ్వరుని సందేశాన్ని అతని దాసులకు అందించటం మాత్రమే. ఈ సందేశ కార్యం, మానవ శ్రేయోభిలాషపై ఆధారపడిఉన్న ఒక అనుకూల కార్యం. ఇది ప్రతికాలంలోనూ, ప్రతి తరంలోనూ నిరంతరంగా కొనసాగుతూ ఉంటుంది.

దీనికి వ్యతిరేకంగా, జిహాద్ అంటే యుద్ధం అనే అర్థం ఎప్పుడు వర్తిస్తుందంటే, కేవలం ఎప్పుడైతే ఏదైనా ఒక ముస్లిం రాజ్యాంపై మరో రాజ్యం అక్రమంగా దండెత్తినప్పుడు ఆత్మ రక్షణార్థం చేసే యుద్ధాన్ని మాత్రమే జిహాద్ అంటారు. ఈవిధమైన దాడిని ఎదుర్కొనే బాధ్యత ప్రజల(NGOs)పై ఏమాత్రం ఉండదు. దానిని ఎదుర్కొనే బాధ్యత కేవలం అక్కడున్న ప్రభుత్వానిది మాత్రమే. అది దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తుంది.

**సమాప్తం!**




# MAULANA WAHIDUDDIN KHAN
## Telugu Books

## CPS INTERNATIONAL

Presenting Islam Relevant to the Modern Age

WEBSITE: WWW.CPSGLOBAL.ORG

Join in Telegram: https://t.me/+9WpH8dq2Xuk0Yzhl

Instagram : https://www.instagram.com/wahiduddinkhantelugu/


Facebook : https://www.facebook.com/cpstelugu1

YouTube : https://www.youtube.com/@CPSInternational


For more details **CONTACT: 9948743704, 8686181834**

**Download Maulana's all English Books here: Download**

**Download Maulana's all Urdu Books here: Download**



Book No: 1 Pages :684
Download




Book No: 2 Pages :33
Download




Book No : 3 Pages :26
Download




Book No : 4 Pages :43
Download




Book No : 5 Pages :38
Download




Book No : 6 Pages :47
Download




Book No : 7 Pages :46
Download




Book No : 8 Pages :223
Download




Book No : 9 Pages :172
Download




Book No :10 Pages :60
Download




Book No :11 Pages :98
Download




Book No :12 Pages :227
Download




Book No :13 Pages :117
Download





Book No :14 Pages :41
Download


Book No :15 Pages :28
Download




Book No :16 Pages :53
Download



Book No :17 Pages :25
Download




Book No :18 Pages :70
Download



Book No :19 Pages :77
Download



Book No :20 Pages :19
Download




Book No :21 Pages :64
Download



Book No :22 Pages :100
Download




Book No :23 Pages :23
Download




Book No :24 Pages :53
Download




Book No :25 Pages :32
Download




Book No: 26 Pages :70
Download




Book No: 27 Pages :49
Download





Book No : 28 Pages :61
Download




Book No : 29 Pages :81
Download



Book No : 30 Pages :71
Download


Book No :31 Pages :86
Download



Book No :32 Pages :224
Download



Book No :33Pages :74
Download




Book No :34 Pages :61
Download





Book No :35 Pages :42
Download



Book No :36 Pages :32
Download




Book No :37 Pages :129
Download


Book No :38 Pages :78
Download



Book No :39 Pages :31
Download




Book No :40 Pages :28
Download




Book No :41 Pages :53
Download



Book No :42 Pages :54
Download




Book No :43 Pages :42
Download



Book No :44 Pages :74
Download





Book No :45 Pages :81
Download




Book No :46 Pages :70
Download


Book No :47 Pages :57
Download



Book No :48 Pages :26
Download



Book No :49 Pages :83
Download




Book No :50 Pages :173
Download




Book No: 51 Pages :29

Download



Book No: 52 Pages :21

Download



Book No : 53 Pages :56

Download



Book No : 54 Pages :66

Download



Book No : 55 Pages :24

Download




Book No :56 Pages :23

Download





Book No :57 Pages :36

Download




Book No :58 Pages :41

Download




Book No :59 Pages :61

Download




Book No :60 Pages :33

Download





Book No :61 Pages :44

Download





Book No :62 Pages :32

Download




Book No :63 Pages :85

Download




Book No :64 Pages :187

Download




Book No :65 Pages :126

Download





Book No :66 Pages :36

Download





Book No :67 Pages :47

Download




Book No :68 Pages :66

Download





Book No :69 Pages :354

Download





Book No :70 Pages :97

Download




Book No :71 Pages :73

Download




Book No :72 Pages :69

Download




Book No :73 Pages :46

Download




Book No :74 Pages :58


Download




Book No :75 Pages :18

Download

జిహాద్ అంటే, యుద్ధానికిగాని లేక హింసాయుత చర్యలకుగాని పర్యాయపదం కాదని ఈ పుస్తక రచయిత తన రచనల ద్వారా వివరించారు. జిహాద్ అనేది ఒక పవిత్ర లక్ష్యం కోసం కృషిచేసే పరిశ్రమకు మారుపేరు. దైవప్రసన్నత పొందటానికి సన్మార్గంపై స్థిరంగా ఉండటానికిగాను తన మనోవాంఛలకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే జిహాద్-ఎ-నఫ్స్ అంటే అర్థం. అలాగే జిహాద్-ఎ-దావా అంటే దైవసందేశాన్ని సర్వమానవులపట్ల కరుణ వాత్సల్యం కలిగి, వారి శ్రేయాన్ని కోరుతూ శాంతియుత పద్దతులలో అందించటం అని అర్థం. ఎప్పుడైతే ఒక ముస్లిం దేశంపై అన్యాయంగా దండెత్తి సైనికచర్య చేపట్టినప్పుడు, అక్కడున్న స్థానిక ప్రభుత్వం ఆ దాడిని ఎదుర్కోవటానికిగాను తాత్కాలిక యుద్ధం (ఖితాల్) చేపడుతుంది. జిహాద్ యొక్క విత్పృతార్థంలో ఈ యుద్ధం ఒక భాగం మాత్రమే. వ్యక్తిగతంగా ఎవరు కూడా ఇటువంటి జిహాద్‌ను చేపట్టటం చట్ట విరుద్ధం. ముస్లింలుచేసే హింసాయుత చర్య ఏమాత్రం కూడా ఇస్లామి జిహాద్ కాజాలదు సరికదా అది ఒక కల్లోలం మాత్రమే. దైవసందేశాన్ని ప్రతిమనిషికి, ప్రతితరానికి అందించటమే నిజమైన జిహాద్. అందుకే ఈ జిహాద్‌ను జిహాద్-ఎ-అక్బర్ (మహోన్నత పరిశ్రమ) అని ఖురాన్ 25:52లో చెబుతుంది.



మౌలానా వహీదుద్దీన్ ఖాన్ (1925-2021)గారు ఇస్లామియ పండితులు, ఆధ్యాత్మిక గురువు, శాంతి దూత. ఆధునిక పద్దతిలో ఇస్లాం మరియు ఖురాన్ ఆధ్యాత్మిక అర్థాన్ని, దైవసందేశ జ్ఞానాన్ని, మరియు ధార్మిక సిద్ధాంతాలను హేతుబద్ధంగా వ్యాఖ్యానిస్తూ, సుమారు 200 పుస్తకాలను రచించటమే కాకుండా, వేల సంఖ్యలో తన ప్రసంగాలను పొందుపరచి, ప్రపంచ వ్యాప్తంగా వినుతికెక్కారు. మౌలానా వారి ఖురాన్ ఆంగ్లఅనువాదం ఎంతో సులువుగా, స్పష్టంగా ఆధునిక శైలిలో ఉందని కొనియాడబడింది. ప్రజల ఆలోచనలను పునరుద్ధరింపచేసి, వారు ధార్మిక జీవితం గడపటానికి మరియు ఇస్లాంను ఆధునిక శైలిలో శాంతి, అహింసాయుత ఆధ్యాత్మికతల ఆధారంగా ప్రజల ముందు ఉంచటానికిగాను, 2001లో అంతర్జాతీయ శాంతి మరియు ఆధ్యాత్మికతల కేంద్రం(సి.పి.ఎస్)పేరుతో ఒక అంతర్జాతీయ సంస్థను మౌలానాగారు స్థాపించారు.

CPS International
centre for peace & spirituality

Goodword

www.cpsglobal.org
info@cpsglobal.org

www.goodwordbooks.com
info@goodwordbooks.com